RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 74 మంగళవారం 28 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## హైదరాబాద్ శివార్లలో

# 100 ఎకరాల్లో భారీ గోశాల

- రూ. 157 కోట్లు మంజూరు
- రంగారెడ్డి జిల్లా ఎన్కేపల్లిలో స్థలం కేటాయింపు
- భూమిని నమ్ముకున్న 40 కుటుంబాలకు పునరావాసం, ఉద్యోగ హామీ
- భూమిని స్వాధీనం చేసుకున్న హెచ్ఎండీఏ.. టెండర్ల ప్రక్రియ ప్రారంభం
- నగరంలోని నిరాశ్రయ గోవులకు ఆశ్రయం కల్పించడమే లక్ష్యం
- ప్రతి కుటుంబానికి అదే ప్రాంతంలో 300 గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు కుటుంబంలో ఒకరికి గోశాలలోనే ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం కల్పిస్తామని హామీ



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద, అత్యంత ఆధునిక గోశాల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. హైదరాబాద్ నగరంలో నిరాదరణకు గురవుతున్న గోవులకు సురక్షిత ఆశ్రయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలో 100 ఎకరాల సువిశాల ప్రభుత్వ భూమిలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల రూ. 157 కోట్లతో పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడంతో పనులు వేగవంతమయ్యాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. - మిగతా 2 లో

## కేటీఆర్ తనస్థాయి వ్యక్తి కాదన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని స్వయంగా కవితనే హెచ్చరించారు: మంత్రి కోమటిరెడ్డి**

**కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావు దోచుకున్నారని కవిత చెప్పారన్న మంత్రి**

**కాళేశ్వరం అవినీతి అంశంలో రామన్న జాగ్రత్తగా ఉండాలని కవిత అన్నారని వ్యాఖ్య**

కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావు దోచుకున్నారని, కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని స్వయంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంశంలో... రామన్నా జాగ్రత్త" అని - మిగతా 2 లో

## హైడ్రా ప్రజావాణికి

# కబ్జా ఫిర్యాదుల వెల్లువ

- సాక్ష్యాలతో తరలివస్తున్న జనం
- హైడ్రా ప్రజావాణికి పోటెత్తిన భూకబ్జా ఫిర్యాదులు
- ఒక్కరోజే 52 ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు
- ఫొటోలు, వీడియోలతో సాక్ష్యాలు అందిస్తున్న నగరవాసులు
- చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎక్కువగా ఫిర్యాదులు
- హస్మత్‌పేటలో 28 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై ఆరోపణలు
- ఫిర్యాదులను నేరుగా పర్యవేక్షిస్తున్న కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్‌లో భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై నగరవాసులు నేరుగా రంగంలోకి దిగుతున్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలకు హైడ్రా ప్రజావాణిలో తక్షణ పరిష్కారం లభిస్తుండటంతో, బాధితులు సాక్ష్యాలతో సహా కార్యాలయానికి క్యూ కడుతున్నారు. సోమవారం ఒక్కరోజే ప్రజావాణికి ఏకంగా 52 ఫిర్యాదులు అందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పర్యవేక్షిస్తున్న ఈ కార్యక్రమానికి వస్తున్న ప్రజలు, తమ సమస్యలను ఫొటోలు, వీడియోల రూపంలో అధికారుల ముందుంచుతున్నారు. రోడ్లను ఆక్రమిస్తే ఫొటోలు, చెరువులను కబ్జా చేస్తుంటే వీడియోలతో సహా వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. కొందరు బాహాటంగా తమ వివరాలు వెల్లడిస్తుంటే, - మిగతా 2 లో

## ఆధార్ కార్డుకు సంబంధించి నవంబర్ 1 నుంచి మారనున్న రూల్స్




**అడ్రస్ మార్చాలంటే ఆధార్ కేంద్రానికి వెళ్లనక్కర్లేదట**

**పేరు, మొబైల్ నెంబర్ కూడా మార్చేసుకోవచ్చు**

**ఇంట్లో నుంచే ఆన్ లైన్ లో మార్పులు చేసుకోవచ్చని అధికారుల వెల్లడి**

ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాలంటే ఉదయాన్నే ఆధార్ కేంద్రాలకు పరుగుపెట్టి, చాంతాడంత క్యూలో నిల్చుని టోకెన్ తీసుకుని పడిగాపులు కాస్తే తప్ప సాధ్యం కాదు. చిన్న చిన్న మార్పులకూ ఓ రోజు మొత్తం ఆధార్ కేంద్రంలోనే గడిచిపోతుంది. కొన్నిసార్లు రద్దీ - మిగతా 2 లో

# రెండో దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్

- 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ
- ఎస్ఐఆర్ రెండోదశ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన సీఈసీ జ్ఞానేష్ కుమార్
- బీహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందన్న ప్రధాన ఎన్నికల కమిషనర్
- 12 రాష్ట్రాల్లో సుమారు 51 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు
- 21 ఏళ్ల కింద ఓటర్ల జాబితా సవరణ జరిగిందన్న జ్ఞానేశ్ కుమార్




దేశంలో రెండో విడత సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్‌ను మంగళవారం నుంచి చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండో విడత ఎస్ఐఆర్ చేపడతామని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం నుంచి ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, రాజస్థాన్, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, పుదుచ్చేరి, అండమాన్, లక్షద్వీప్‌లో ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. డిసెంబరు 9న ముసాయిదా ఎస్ఐఆర్ జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని వివరించారు. దేశంలో ఇప్పటివరకు 8సార్లు - మిగతా 2 లో

## 70 రైళ్లు రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే




**బంగాళాఖాతంలో 'మోంథా' తుపాను..**

**తీర ప్రాంతాలకు హెచ్చరిక**

**ఏపీ, ఒడిశా మార్గంలో మొత్తం అనేక రైలు సర్వీసులు రద్దు**

**దక్షిణ మధ్య, ఈస్ట్ కోస్ట్ రైల్వేల కీలక నిర్ణయం**

**అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో రైళ్ల రాకపోకలపై ప్రభావం**

**ప్రయాణానికి ముందు సమాచారం తెలుసుకోవాలని ప్రయాణికులకు సూచన**

## మొంథా' తుపానుపై అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- వదంతులు నమ్మవద్దని ప్రజలకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి
- కాకినాడలో వాతావరణం ప్రశాంతంగా ఉందని వెల్లడి
- రాష్ట్ర తీరాన్ని దాటనున్న మొంథా తుపాను
- అధికారిక సమాచారం కోసం కలెక్టర్, పోలీసు ఖాతాలను చూడాలని సూచన
- విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు




## ఏపీలో రూ.33,630 కోట్ల రైల్వే ప్రాజెక్టులు

- పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చ
- పలు నిర్మాణాలకు సంబంధించి రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపిన రాష్ట్రప్రభుత్వం
- కేంద్ర నిధులతో రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టుల్లో రైల్వేవి అత్యధికంగా 28 ప్రాజెక్టులు




రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు. నడికుడి–శ్రీకాళహస్తి, గుంటూరు– గుంతకల్, గుణదల ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్–తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. అలాగే రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపింది. - మిగతా 2 లో

# 'మొంథా' ముంచుకొస్తోంది....

- బంగాళాఖాతంలో మొంథా తుపాను
- ఏపీ తీరం దిశగా పయనం
- కృష్ణా జిల్లాకు అతి భారీ వర్ష సూచన
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న విపత్తుల నిర్వహణ సంస్థ
- మొంథా' తుపానుపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- జీరో క్యాజువాలిటీ లక్ష్యంతో సహాయక చర్యలు ముమ్మరం
- 19 జిల్లాల్లో 40 లక్షల మందిపై ప్రభావం అంచనా
- సురక్షిత ప్రాంతాలకు వేలాది మంది ప్రజల తరలింపు
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలవాలని సూచన
- సహాయ శిబిరాలు, అత్యవసర సేవలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం
- తుపాను బాధితులకు 24 గంటలూ సాయం అందిస్తామని భరోసా
- రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- సీఎంకు ఫోన్ చేసి వివరాలు అడిగిన ప్రధాని మోదీ






మొంథా తుఫాన్ రూపంలో ముంచుకొస్తున్న పెను విపత్తును ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా చేపట్టే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. తుపాను సహాయక చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం - మిగతా 2 లో

### ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందబాటులో ఉండాలి

తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు

### ప్రధాని మోదీ ఫోన్ యంత్రాంగానికి కీలక ఆదేశాలు

మొంథా తుపాను ప్రభావంపై సీఎం చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం ప్రధానికి వివరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 28 - 10 - 2025

# ఏజెన్సీ బడుల్లో విద్యార్థుల వరుస మరణాలు ఆందోళనకరం



ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల వరుస మరణాలు ఆందోళనకరమని ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల వరుస మరణాలు ఆందోళనకరమని ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్విటర్‌లో చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్రే కారణమని ఆరోపించారు. కురుపాం ఘటన తర్వాతైనా ప్రభుత్వం నిద్రమత్తు వీడకపోవడం సిగ్గుచేటని, ముక్కు పచ్చలారని బిడ్డలను అన్యాయంగా పొట్టన పెట్టుకుంటున్నారని విమర్శించారు.మన్యం జిల్లా హడ్డుబంగి పాఠశాల విద్యార్థిని మృతి కూటమి ప్రభుత్వం చేసిన వరుస హత్యనేనని ఆరోపించారు. బిడ్డ బంగారు భవిష్యత్ ను చిదిమేశారని, గురుకులాల్లో పిల్లల జీవితాలను గాల్లో దీపాలుగా మార్చారని దుయ్యబట్టారు. చంద్రబాబు 16 నెలల పాలనలో 21 మంది బిడ్డలు చనిపోయారంటే వారి మృతదేహాలపై పాలన సాగుతున్నట్లు లెక్క అని పేర్కొన్నారు. వరుస మరణాలు కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.గిరిజన సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమం అంతా బూటకమని, పేరు గొప్ప.. ఊరు దిబ్బలా ఉందని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 840 సంక్షేమ హాస్టళ్లు, స్కూళ్లు సమస్యలకు కేంద్రాలుగా మారాయని అన్నారు. తాగేందుకు గుక్కెడు నీళ్లు కరువు. ఆర్వో ప్లాంట్లు పనిచేసిన దాఖలాలు లేవని అన్నారు.గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై కూటమి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరణించిన 21 మంది విద్యార్థులకు రూ. 50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బడుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు.

## బస్సు ప్రమాద మృతదేహాల గుర్తింపు



కర్నూలు జిల్లా చిన్న టేకూరు శివారు 44వ జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది అగ్నికి ఆహుతై న విషయం విదితమే. గుర్తుపట్టలేని స్థితి లో ఉన్న మృతదేహాల మాంసపు ముద్దలను.. వారి కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి డీఎన్ఏ పరీక్షల అనంతరం ఆదివారం వారివారి కుటుం బ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులకు అప్పగింతకర్నూలు జిల్లా చిన్న టేకూరు శివారు 44వ జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది అగ్నికి ఆహుతై న విషయం విదితమే. గుర్తుపట్టలేని స్థితి లో ఉన్న మృతదేహాల మాంసపు ముద్దలను.. వారి కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి డీఎన్ఏ పరీక్షల అనంతరం ఆదివారం వారివారి కుటుం బ సభ్యులకు అప్పగించారు. ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అందజేసి, మృతదేహాలను అంబులెన్స్‌లో వారివారి ప్రాంతాలకు తరలించారు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఆరుగురు ఉన్నారు. 1.చందన మంగ, తండ్రి శ్రీవలీబ్‌గౌడ్ మంగ, శ్రీనివాసనగర్, హెచ్‌ఎంటీ రోడ్, హైదరాబాద్. 2.సంధ్యారాణి, హెచ్‌ఎంటీ రోడ్, హైదరాబాద్3.మేఘనాథ్, శ్రీనివాసనగర్, కోదాడ4.అనూష, వస్త కొండూర్, గుండాల మండలం, నల్లగొండ జిల్లా5.బొంత ఆదిశేషగిరిరావు, సాయి దత్తా ఎన్‌క్లేవ్, హైదర్‌గూడ, రంగారెడ్డి జిల్లా6.కీనుగ దీపక్ అంబదాల, రాయగఢ్ మద్యం మత్తులో బైకర్ శివశంకర్‌కర్నూలు జిల్లా, లెందకొండ,పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న టేకూరు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి శివశంకర్ మద్యం మత్తులో ఉండి బైక్ నడుపుతూ ప్రమాదానికి గురై మృతి చెందినట్టు ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆర్‌ఎఫ్‌ఎస్ఎల్ నివేదిక ప్రకారం మృతుడి విస్సెరా నమూనాలో మద్యం ఆనవాళ్లు ఉన్నట్లు తేలిందనని తెలిపారు.

## మొంథా తుపాను ప్రభావం.. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం



మొంథా తుపాను కారణంగా ఏపీ సర్కార్ పలు జిల్లాల విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది. మొంథా తుపాను కారణంగా ఏపీ సర్కార్ పలు జిల్లాల విద్యా సంస్థలకు సెలవులుప్రకటించింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే విశాఖపట్నం, అనకాపల్లి, పశ్చిమగోదావరి జిల్లాలో ఈనెల 27 నుంచి రెండు రోజుల పాటు సెలవును ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్‌వాడీలకు సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.అనకాపల్లి జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలకు ఈనెల 27, 28, 29 మూడు రోజుల పాటు సెలవులు ప్రకటిస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లాలో 27, 28వ తేదీల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. కలెక్టరేట్, రెవెన్యూశాఖ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లాలోని తీరప్రాంతాల్లో మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉండనుందని వాతావరణశాఖ హెచ్చరికల మేరకు జిల్లా అధికారులు పలు చర్యలు తీసుకున్నారు తుపాను పరిస్థితుల దృష్ట్యా ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు తిరగవద్దని , ఇప్పటికే బీచ్‌లు, పర్యాటక రీక్రియేషన్ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అక్టోబర్ 30 నుంచి టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం



టీటీడీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఆధ్వర్యంలో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలను వెల్లడిస్తారని ఆలయ అధికారులు వివరించారు.సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. నవంబర్ 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుంచి స్వామిజీలు భక్త కోటికి ధార్మిక సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. అక్టోబర్ 31న ఉదయం 4.30 అందరూ పాత్రులు కావాలనే ఉన్నతాశయంతో మెట్లోత్సవ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు చేపట్టిందన్నారు.

## యూపీలో ఏసీ స్లీపర్ బస్‌లో మంటలు



మొన్న ఏపీలో, నిన్న రాంచీలో ప్రయాణికుల బస్సుల్లో మంటలు చెలరేగి దగ్ధం కాగా, తాజాగా యూపీలో ఒక డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్‌కు నిప్పంటుకోగా, ప్రయాణికులు త్రుటిలో ప్రాణాలతో తప్పించుకున్నారు.ప్రయాణికులకు త్రుటిలో తప్పిన ప్రమాదం మొన్న ఏపీలో, నిన్న రాంచీలో ప్రయాణికుల బస్సుల్లో మంటలు చెలరేగి దగ్ధం కాగా, తాజాగా యూపీలో ఒక డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్‌కు నిప్పంటుకోగా, ప్రయాణికులు త్రుటిలో ప్రాణాలతో తప్పించుకున్నారు. ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై రెవ్రీ టోల్ ప్లాజా వద్ద ఆదివారం ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ప్రయాణికులు ఎవరూ గాయపడ లేదనిఅధికారులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీ నుంచి గోండాకు లక్నో మీదుగా 39 మంది ప్రయాణికులతో వెళ్తున్న డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్‌లో ఆదివారం ఉదయం 4.45 గంట సమయంలో రెవ్రీ టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ప్రయాణికులందరినీ కిందకు దించేశారు. అనంతరం బస్ మంటల్లో దగ్ధమైంది.

## ‘ఫీజు’ బకాయిల కోసం పోరుబాట.. ఈనెల 29న ‘చలో కలెక్టరేట్’

### ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, అధ్యాపకుల అవస్థలు

### నష్టాల్లో ఉన్న యాజమాన్యాలు

### బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే యాజమాన్యాలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమం చేపట్టనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 29న ‘హలో విద్యార్థి-చలో కలెక్టరేట్’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే యాజమాన్యాలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమం చేపట్టనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 29న ‘హలో విద్యార్థి-చలో కలెక్టరేట్’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో ‘చలో కలెక్టరేట్’ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గడిచిన 22 నెలలుగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వడమే లేదని మండిపడ్డారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందక విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఇక్కట్లు పాలువుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రైవేటుకాలేజీ యాజవ రాన్యాలునష్టాలతోఅనేక ఇబ్బందు లుపడుతున్నారనితెలిపారు. అప్పుల నితెలిపారు.అక్కడపనిచేసే సిబ్బందికి సరిగా జీతాలు అందడం లేదని చెప్పారు.ఆయాసిబ్బంది కుటుంబాలు ఆర్థికంగాచాలాకష్టాలను అనుభ విస్తున్నారనితెలిపారు.విద్యా సంవ త్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలుభీష్మించుకుని ఉన్నా యని ఆయన పేర్కొన్నారు. ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని మెలిక పెడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల కుటుంబాలు నగలు, ఆస్తులు తాకట్టు పెడుతున్నారని తెలిపారు. విద్యాశాఖ బాధ్యతలను ఎపట్టించుకోకపోవడంతోప్రైవేటుకాలేజీలవ్యవస్థ కుప్పకూలి పోతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కాలేజీలు బంద్ పాటిస్తామని యాజమాన్యాలు బెదరిస్తే.. రూ.600 కోట్లు దసరాకు ఇస్తామన్న సర్కారు.. దీపావళి వెళ్లిపోయినా రూపాయి కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు స్వామియాదవ్, యాదవ్‌క్రాంతి, శ్రీనునాయక్, రెహ్మా న్ తదితరులు పాల్గొన్నారు.




## 66 బస్సులు సీజ్ - ప్రైవేటు ట్రావెల్స్‌పై 371 కేసులు నమోదు

### ప్రైవేటు ట్రావెల్స్‌పై రవాణాశాఖ ప్రత్యేక డ్రైవ్

### నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న ట్రావెల్స్‌పై ఆర్టీఏ చర్యలు

కర్నూలు సమీపంలో వి-కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందిన దుర్ఘటన దృష్ట్యా ఈ తరహా ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు రవాణాశాఖ చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీఏ అధికారులు ప్రైవేటు ట్రావెల్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా మూడో రోజు ప్రత్యేక తనిఖీలు చేశారు. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో ప్రత్యేక బృందాలుగా విడిపోయి తనిఖీలు చేశారు.నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు 371 ట్రావెల్స్‌పై కేసులు నమోదు చేశారు. పలుమార్లు జరిమానాలు విధించినా తీరు మార్చుకోకుండా అడ్డగోలుగా తిరుగుతోన్న 66 ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని ట్రావెల్స్ నుంచి 7 లక్షల 12 వేల జరిమానా వసూలు చేశారు. 23 బస్సుల్లో అత్యవసర ద్వారాలు తెరచుకోకుండా ఆ ప్రాంతంలో సీట్లు, బెర్తులు ఏర్పాటు చేశారని గుర్తించిన అధికారులు, వీటిపై కేసులు నమోదు చేసి భారీ జరిమానా విధించారు.బస్సుల్లో అగ్ని ఆర్పే సిలిండర్లు లేని 79 బస్సులపైనా కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. ఫైర్ అలారం వ్యవస్థ లేని 18 ట్రావెల్స్ బస్సులపై చర్యలు తీసుకున్నారు. అనధికారంగా బస్సు సీటింగ్?లో మార్పులు చేసిన 42 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా 61 ప్రైవేటు ట్రావెల్స్‌పై కేసులు నమోదు చేయగా, కర్నూలు - 37, తిరుపతి -14, పల్నాడు -17, నంద్యాల - 14 కేసులు నమోదు చేశారు. మూడు రోజుల్లో కలిపి మొత్తం 120 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసినట్లు రవాణాశాఖ అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో ముఖ్యంగా ఆలిండియా పర్మిట్ తీసుకొని, ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇక్కడ తిరుగుతున్న బస్సులపై అధికారులు దృష్టిపెట్టారు. ఆయా బస్సుల రికార్డులు పరిశీలించి, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో ఉన్నట్లుగానే బస్సు డిజైన్ ఉందా? ఏమైనా మార్పులు చేశారా అత్యవసర ద్వారం ప్రయాణికులకు కనిపించేలా ఉందా అనేది తనిఖీ చేశారు.అత్యవసర ద్వారం వద్ద అదనంగా సీటు, బెర్త్ ఏర్పాటు చేశారా అన్ని కిటికీలకూ పక్కన అత్యవసర సమయంలో అద్దాలు పగలగొట్టేందుకు వీలుగా సుత్తులు ఉన్నాయా ప్రయాణికుల లగేజీ కాకుండా పార్శిళ్లు రవాణా చేస్తున్నారా ప్రయాణికుల జాబితా ఉందా? లేదా? వంటివి పరిశీలించారు.రోడ్డెక్కని బస్సులే ఎక్కువ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రవాణాశాఖ అధికారుల విస్తృత తనిఖీల కారణంగా అనేక ట్రావెల్స్ సంస్థలు తమ బస్సు సర్వీసులను నిలిపేశాయి. సాధారణంగా వారాంతంలో ట్రావెల్స్ బస్సుల్లో సీట్లకు, బెర్తులకు మంచి డిమాండ్ ఉంటుంది. కర్నూలు ఘటన అనంతరం రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తుండటంతో ట్రావెల్స్ యాజమాన్యాలు అప్రమత్తమయ్యాయి. ఉల్లంఘనలు ఎక్కడ బయటపడతాయోనని చాలా ట్రావెల్స్ యాజమాన్యాలు తమ బస్సులను నడపటం లేదు. పరిమితంగా కొన్ని బస్సులనే నడుపుతున్నారు. మూడు రోజులుగా ట్రావెల్స్ బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.




## ఒకే పల్లెలో 10 రాష్ట్రాల ప్రజలు

### భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా టీఆర్‌నగర్

### ఒకే ఊర్లో 10 రాష్ట్రాలకు చెందిన ప్రజలు

### జగిత్యాల జిల్లాలోని టీఆర్‌నగర్‌పై స్పెషల్ స్టోరీ

అనగనగా ఒక ఊరు. అక్కడ 10 రాష్ట్రాల ప్రజలు జీవిస్తున్నారు. ఇదేదో కథలా ఉందే అనుకుంటే మీరు ‘తప్పు’లో కాలేసినట్లే. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా అలాంటి పల్లె నిజంగానే తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఇప్పుడు ఆ ఊరి జనాభా దాదాపు 9 వేల మంది. అక్కడ దాదాపు అన్ని భాషలు మాట్లాడే వారు ఉన్నారు. మరి ఆ ఊరి కథేంటి ఏ విధంగా అన్ని రాష్ట్రాల వారు అక్కడకు చేరారో తెలుసుకుందామా?.ఒకే పల్లెలో 10 రాష్ట్రాల ప్రజలు : దేశంలో అన్ని వర్గాలు, మతాల వారు ఉంటారు. కానీ ఆ పల్లెలోనే దాదాపు సగం రాష్ట్రాల జనాభా నివాసం ఉంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోనే ఆ పల్లెటూరు ఉంది. దానిపేరే టీఆర్‌నగర్ (తారకరామనగర్). 1984లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం పేదలకు ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో నర్సింగాపూర్ శివారులోని భూములను తీసుకొని పక్కా ఇళ్లను నిర్మించారు. ఒక్కొక్కరు గ్రామంలో చేరటంతో దానిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. గత పురపాలక ఎన్నికల్లో జగిత్యాల పట్టణంలో ఆ గ్రామాన్ని విలీనం చేశారు.9 వేల జనాభా : ఈ టీఆర్‌నగర్ గ్రామంలో 2 వార్డులతో దాదాపు 9 వేల మంది జీవిస్తున్నారు. ఇక్కడ ఉంటున్న వారిలో గతంలో తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 జిల్లాలకు చెందిన వారుండగా ఆంధ్రప్రదేశ్?, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, ఢిల్లీ తదితర 10 రాష్ట్రాలకు పైగా జనాభా ఇక్కడ నివాసం ఏర్పరచుకున్నారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో జన్మించిన వారు తమది ఇదే ప్రాంతంగా చెప్పుకొంటారు.సర్వ మతాలు, అన్ని వర్గాలు : టీఆర్‌నగర్ గ్రామం భిన్నత్వానికి ప్రతీకగా చెప్పవచ్చు. ఇక్కడ క్రైస్తవ, ముస్లిం, హిందూ, సిక్కులతో పాటు అన్ని వర్గాలవారు ఉన్నారు. వారంతా ఎంతో ఐకమత్యంగా ఉంటారు. నాలుగు దేవాలయాలుండగా, మూడు మసీదులు, రెండు చర్చిలు, సిక్కుల కోసం గురుద్వార్ కూడా ఉంది. ముస్లింలకు ఉర్దూ స్కూల్, ఇతరులకు మదర్సా అనే అరబ్ బడి ఉంది. అక్కడే వారి పిల్లలు విద్యనభ్యసిస్తున్నారు. దాదాపు అన్ని భాషలు మాట్లాడే వారు గ్రామంలో నివాసం ఉంటున్నారు. టీఆర్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరముందని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.వలసకు కారణం : జగిత్యాల పట్టణంతో పాటు, కోరుట్ల, మెట్‌పల్లి, కరీంనగర్ పట్టణాలకు సమీపంలో టీఆర్‌నగర్ గ్రామం ఉంది. ఉపాధి కోసం ఇక్కడికి వచ్చిన వారికి టీఆర్‌నగర్‌లో (తారకరామనగర్?) అద్దె ఇళ్లు తక్కువ ధరకు లభించడం, గ్రామంలో ఎక్కువగా కూలీలు ఉండటంతో తాము కూడా కలిసి ఉందామనే ఆలోచనతో ఇక్కడే చాలా కాలంగా ఉండిపోయారు. ఈ ప్రాంతంలో చిన్న చిన్న వ్యాపారాలు, ఇటుక బట్టీల్లో పనిచేసే కూలీలున్నారు. సమీపంలోనే పట్టణాలు ఉండటం వల్ల వ్యాపారాలతో లాభసాటిగా ఉండటం వారంతా ఇక్కడే స్థిరపడేవిధంగా చేసింది. ఇలాంటి గ్రామం తెలంగాణ రాష్ట్రంలో ఉండటం నిజంగా విశేషమే అని చెప్పాలి. ఎక్కడో సుదూర ప్రాంతం నుంచి పొట్టకూటికోసం వచ్చి ఇక్కడ అంతా ఒక్కటిగా ఉండటం గొప్పవిషయం.



## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలొ పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!

గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూు×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?



ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పొటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

# భారీగా మినిమమ్ బ్యాలెన్స్‌ను పెంచేసిన హెచ్‌డీఎఫ్‌సీ..!




ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆగస్టు ఒకటి నుంచి తెరిచిన ఖాతాలకు ఈ రూల్ వస్తుందని పేర్కొంది. బ్యాంక్ నిర్ణయం నేపథ్యంలో ఆగస్టు ఒకటి తర్వాత సేవింగ్ అకౌంట్ తెరిచిన ఖాతాదారులందరూ తప్పనిసరిగా నెలవారీ మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ.25వేలు నిర్వహించాల్సి ఉంటుంది. ఖాతాలో తక్కువగా ఉంటే.. జరిమానా విధించనున్నది.గతంలో బ్యాంకు కనీస మినిమమ్ బ్యాలెన్స్ పరిమితి రూ.10వేలుగా ఉండేది. ఈ కొత్త నిబంధనలను అన్ని ప్రధాన మెట్రో నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తున్నది. గతంలో తీసిన ఖాతాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇంతకు ముందు ఐసీఐసీఐ బ్యాంక్ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ.10వేల నుంచి రూ.50వేలకు పెంచిన విషయం తెలిసిందే. అయితే, వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెనక్కి తగ్గింది. పరిమితిని రూ.15వేలకు తగ్గించింది.మరో వైపు తక్షణ చెల్లింపు సర్వీస్ (%×వీూ%) ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 25వేల కంటే ఎక్కువగా డబ్బులు బదిలీ చేస్తే ఫీజులు వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిబంధన అమలులోకి రానున్నది. ప్రస్తుతం రూ.25వేల నుంచి రూ.లక్షల వరకు పంపితే రూ.2 వసూలు చేస్తుండగా.. రూ.2లక్షల వరకు పంపితే రూ.6.. రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ.10(జీఎస్టీ అదనం)గా వసూలు చేస్తున్నది

# పెరుగుతున్న చార్జీలు.. ఎస్బీఐ ఐఎంపీఎస్ ప్రియం

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ.. రిటైల్ కస్టమర్ల ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) లావాదేవీ చార్జీలను సవరిస్తున్నట్టు ప్రకటించింది.




**రేపట్నుంచే అమల్లోకి**

పభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ.. రిటైల్ కస్టమర్ల ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) లావాదేవీ చార్జీలను సవరిస్తున్నట్టు ప్రకటించింది. ఆన్‌లైన్‌లో, బ్యాంక్ శాఖల్లో జరిపే లావాదేవీలనుబట్టి చార్జీలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో కొత్తగా చార్జీలను వేసినట్టు తెలుస్తున్నది. ఇక పెరిగిన చార్జీలు ఈ నెల 15 (శుక్రవారం) నుంచి అమల్లోకి వస్తాయి. అయితే ఆన్‌లైన్ వినియోగదారులకు రూ.25 వేలదాకా ఐఎంపీఎస్ లావాదేవీలకు ఎలాంటి చార్జీలు ఉండవు. ఆపైన మాత్రం చార్జీలుంటాయి. ఐఎంపీఎస్ బ్యాంక్ కస్టమర్లకు నిరంతరం అందుబాటులో ఉండే సేవ.

**చార్జీలు ఇలా..**

రూ.25 వేల నుంచి లక్ష రూపాయల వరకు రూ.2 చార్జీ పడుతుంది. లక్ష రూపాయలు-రూ.2 లక్షలకు చార్జీ రూ.6గా ఉంటుంది. రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు రూ.10 చార్జీ వర్తిస్తుంది. వీటికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనం. ప్రస్తుతం ఈ లావాదేవీలన్నీ ఉచితంగానే జరుగుతున్నాయి. కాగా, ఐఎంపీఎస్‌పై లావాదేవీ పరిమితి రూ.5 లక్షలే (ఎస్ఎంఎస్, ,ఐవీఆర్ మినహా)నన్న విషయం తెలిసిందే. అలాగే ఎస్బీఐలో వేతన ఖాతాదారులకు ఆన్‌లైన్ ఐఎంపీఎస్ బదిలీలపై ఎలాంటి చార్జీలు పడవు.

**ఈ ఖాతాదారులకు ఊరట**

సాలరీ ప్యాకేజీ అకౌంట్లకు ఆన్‌లైన్ ఐఎంపీఎస్ ఫ్రీ. రక్షణ, పారా మిలిటరీ, ఇండియన్ కోస్ట్ గార్డ్, కేంద్ర ప్రభుత్వ, పోలీస్, రైల్వే శాఖల ఉద్యోగులకు ఎస్బీఐలో వేతన ఖాతాలుంటే వారంతా ఉచితంగానే ఐఎంపీఎస్‌ను వినియోగించుకోవచ్చు. శౌర్య కుటుంబ పెన్షన్ ఖాతాదారులకూ ఈ వెసులుబాటు ఉంటుంది. ఇక కార్పొరేట్ సాలరీ ప్యాకేజీ, రాష్ట్ర ప్రభుత్వ సాలరీ ప్యాకేజీ, స్టార్టప్ సాలరీ ప్యాకేజీ వంటి వేతన ఖాతాదారులకూ చార్జీల్లేవు. ఫ్యామిలీ సేవింగ్స్ అకౌంట్-ఎస్బీఐ రిష్తేకూ ఇంతేనని బ్యాంక్ తెలిపింది.

**కెనరా బ్యాంక్‌లో..**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కెనరా బ్యాంక్‌లో ఐఎంపీఎస్ చార్జీల విషయానికొస్తే.. రూ.1,000లోపు లావాదేవీలపై చార్జీల్లేవు. రూ.1,000-10,000 లావాదేవీలపై రూ.3, రూ.10 వేలు-25 వేలకు రూ.5, రూ.25 వేలు-లక్ష రూపాయల లావాదేవీలకు రూ.8, లక్ష రూపాయలు-రూ.2 లక్షలకు రూ.15, రూ.2 లక్షలు-5 లక్షలకు రూ.20 చార్జీ ఉంటుంది. వీటిపై జీఎస్టీ అదనం.

**పీఎన్‌బీలో..**

ప్రభుత్వ రంగ బ్యాంకైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఐఎంపీఎస్ చార్జీలను పరిశీలిస్తే.. రూ.1,000లోపు లావాదేవీలకు చార్జీలుండవు. ఆపై లక్ష రూపాయలదాకా చార్జీ రూ.6గా ఉన్నది. బ్యాంక్ శాఖల్లో కాకుండా ఆన్‌లైన్‌లో ఈ లావాదేవీ జరిగితే రూ.5గా ఉన్నది. లక్ష రూపాయలపైన లావాదేవీకి రూ.12 చార్జీ ఉంటుంది. ఆన్‌లైన్‌లో రూ.10గా ఉన్నది. వీటికి జీఎస్టీ అదనం.

**ఎస్బీఐ శాఖల్లో..**

ఎస్బీఐ తమ బ్యాంక్ శాఖల ద్వారా జరిగే ఏ సర్వీస్ చార్జీలనూ మార్చలేదు. కనిష్ఠ చార్జీ రూ.2 (జీఎస్టీ అదనం)గా ఉన్నది. గరిష్ఠ చార్జీ రూ.20 (జీఎస్టీ అదనం). ప్రస్తుతానికైతే ఆన్‌లైన్ ద్వారా జరిగే ఐఎంపీఎస్ లావాదేవీలపైనే చార్జీలను వేసింది

# దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా.. 99.7 శాతం ఆన్‌లైన్ చెల్లింపులే

గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గురువారం వెల్లడించింది. గత ఏడాది లావాదేవీల వివరాలను వెల్లడించిన ఆర్బీఐఈ ఏడాది ప్రథమార్ధంలోనూ కొనసాగిన గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంట్ వేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.ఈ ఏడాదిలోనూ..అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్-జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది. ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటం గమనార్హం. అయితే మొత్తం లావాదేవీల విలువలో వీటి వాటా 9 శాతమే (రూ.143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా 17,221 కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు) మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్‌నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాపరంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటి విలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి.నెఫ్ట్‌కు పెరిగిన ఆదరణ2019 నుంచి 2024 వరకు గమనిస్తే.. నెఫ్ట్ లావాదేవీలు సంఖ్యాపరంగా మూడింతలకుపైగా ఎగబాకాయి. 262.2 కోట్ల నుంచి 926.8 కోట్లకు చేరాయి. విలువ కూడా రూ.232.9 లక్షల కోట్ల నుంచి రూ.432.8 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో రూ.237 లక్షల కోట్ల విలువైన 490.5 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రెడిట్ కార్డు




లావాదేవీలు నిరుడు 447.2 కోట్లుగా ఉన్నాయి. విలువ రూ.20.4 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 208.7 కోట్లు, రూ.7.1 లక్షల కోట్లే. ఈ ఏడాది ప్రథమార్ధంలో రూ.11.1 లక్షల కోట్ల విలువైన 266.3 కోట్ల లావాదేవీలు జరిగాయి.

# హైదరాబాద్‌లో ఫైటర్‌జెట్ సిమ్యులేటర్ ఐటీ తరహాలో ఎలక్ట్రానిక్స్,

## టీ-వర్క్స్‌లో రూపుదిద్దుకుంటున్న సిమ్యులేటర్లు

### నాడు దిగుమతులు.. ఇకపై ఎగుమతులు

### కేటీఆర్ దూరదృష్టితో టీ-వర్క్స్ ఏర్పాటు

హార్డ్‌వేర్ రంగంలోనూ హైదరాబాద్‌ను దేశానికి ఆదర్శంగా నిలపాలన్న కేటీఆర్ సంకల్పం ఫలిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-వర్క్స్ సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తున్నది. హైదరాబాద్, ఐటీ తరహాలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగంలోనూ హైదరాబాద్‌ను దేశానికి ఆదర్శంగా నిలపాలన్న కేటీఆర్ సంకల్పం ఫలిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-వర్క్స్ సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తున్నది. ఇప్పటికే డ్రోన్లు, క్షిపణులు, విమాన విడిభాగాలు, రక్షణరంగ ఉత్పత్తులతో దేశం దృష్టిని ఆకర్షిస్తున్న హైదరాబాద్ తాజాగా అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఫ్లైట్ సిమ్యులేటర్ల ఆవిష్కరణకు వేదికగా మారింది.ప్రభుత్వ ఆధీనంలోని టీ-వర్క్స్ వేదికగా యుద్ధ విమానాల ఫ్లైట్కట్ సిమ్యులేటర్ రూపుదిద్దుకుంటున్నది. ఎయిర్‌ఫోర్స్, నేవీ యుద్ధ విమానాల పైలట్ల శిక్షణ కోసం అవసరమయ్యే లెవెల్-డి ఫుల్ ఫ్లైట్కట్ సిమ్యులేటర్లను ఇప్పటి దాకా భారీ వ్యయంతో అమెరికా, యూరప్ నుంచి దిగుమతి చేసుకుంటుండగా, ఇకపై ఆ అవసరం ఉండకపోగా మనమే అగ్రదేశాలకు ఎగుమతి చేయగలిగే సామర్థ్యం మన సొంతమైంది.మూడేళ్లలో ఐదు సిమ్యులేటర్ల సరఫరాయాక్సియల్ ఏరో ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ సిమ్యులేటర్ల తయారీకి అన్ని అనుమతులు సాధించి వాణిజ్య ఉత్పత్తి మొదలు పెట్టింది. వచ్చే మూడేళ్లలో ఐదు సిమ్యులేటర్లను సరఫరా చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ నెలకొల్పిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్(ఐడెక్స్)తో భారీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రస్తుతం మన ఎయిర్‌ఫోర్స్ దిగుమతి చేసుకుంటున్న ఒకో ఫైటర్ జెట్ సిమ్యులేటర్ వ్యయం రూ. 50 కోట్ల దాకా ఉండగా, యాక్సియల్ ఏరో రూ.25-30 కోట్లకే అందజేస్తుంది. టీ-వర్క్స్‌లో పరిశోధనలు సాగిస్తున్న ఈ సంస్థ ఎయిర్‌ఫోర్స్, నేవీ అవసరాలకు తగిన విధంగా ఫ్లైట్కట్ సిమ్యులేటర్లను తయారు చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంది.మరింత సమర్థవంతమైన సిమ్యులేటర్లుఈ సిమ్యులేటర్లు దిగుమతి చేసుకునే వాటికంటే అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉంటాయి. దిగుమతి చేసుకునేవి దిగువన పీఠం నుంచి అన్ని వైపులా 30 డిగ్రీల మేర మాత్రమే వంగడం, లేవడం చేయగలుగుతాయి. యాక్సియల్ ఏరో రూపొందిస్తున్న సిమ్యులేటర్లు 360 డిగ్రీల మేర తిరగగలిగే స్టివార్టు ప్లాట్ ఫామ్‌ను కలిగి ఉంటాయి.దీనివల్ల యుద్ధ క్షేత్రంలో శత్రువుకు దొరకకుండా



తప్పించుకునేందుకు ఫైటర్ జెట్లను నడిపించే పైలట్లు అనుసరించే విన్యాసాలన్నీ ఇందులో సాధ్యమవుతాయి. సిమ్యులేటర్ల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైతే విడిభాగాలు అందించే అనుబంధ పరిశ్రమలు పుట్టుకొస్తాయి. ఎంఎస్ఎంఈ రంగం కూడా ప్రయోజనం పొందుతుంది. భవిష్యత్తులో హైదరాబాద్ ఫ్లైట్కట్ సిమ్యులేటర్ల ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తుంది. విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి.బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటుఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం టీ-వర్క్స్ పేరుతో దేశంలోనే అదిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి పరిశ్రమల మంత్రి కేటీఆర్ 'ఆలోచనలతో రండి.. ఆవిష్కరణలతో వెళ్లండి' అనే నినాదంతో దీనికి అంకురార్పణ చేశారు. అది ఇప్పుడు హార్డ్‌వేర్ ఉత్పత్తుల తయారీ కేంద్రంగా ఎదిగింది. ఇక్కడ పైసా ఖర్చులేకుండా ఆవిష్కర్తలు తమ సరికొత్త ఆలోచనలతో ఉత్పత్తులను ఆవిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నారు. 2016లో కేటీఆర్ చేతుల మీదుగా బేగంపేటలో ప్రారంభమైన ఈ కేంద్రం అనంతరం రాయదుర్గంలోని సొంత భవనానికి మారింది.4.92 ఎకరాల స్థలంలో రూ. 350 కోట్లతో 78వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాన్ని అప్పటి బీఆర్ఎస్ సర్కారు నిర్మించింది. 2023 మార్చి 2న అప్పటి మంత్రి కేటీఆర్ ఈ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఇక్కడ యంత్ర తయారీకి అవసరమైన ఆధునిక పరికరాలు, ఎలక్ట్రానిక్స్ వర్క్ స్టేషన్లు, ఫినిష్ వుడ్ వర్కింగ్ వంటి అనేక వసతులు ఇందులో ఏర్పాటుచేశారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు దశల్లో రూ. 100 కోట్ల విలువచేసే యంత్రాలను ఇక్కడ ఏర్పాటు చేసింది.అత్యాధునిక సిమ్యులేటర్లు: శ్రీధర్‌బాబుఇటీవల టీ-వర్క్స్‌ను సందర్శించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దాదాపు రెండు గంటలపాటు పరిశోధనల పురోగతిని పరిశీలించి, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. క్లిష్టమైన పరిశోధనలను పూర్తిచేసి ఆర్డర్లు సాధించినందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. త్వరలో అత్యాధునిక సిమ్యులేటర్లను రూపొందించి విశ్వనగరం హైదరాబాద్ కీర్తిని జెట్‌వేగంతో గగనతలానికి తీసుకెళ్లాలని సూచించారుఫ్లైట్ సిమ్యులేటర్ అంటే?వాయుసేనలో పైలట్లుగా ఎంపికైన అభ్యర్థులకు మొదట ఫ్లైట్కట్ సిమ్యులేటర్లలో శిక్షణ ఇస్తారు. విమానం ఎగురుతున్నట్టు కృత్రిమ వాతావరణాన్ని సృష్టించే సిమ్యులేటర్లు నిజంగానే ఎయిర్ క్రాఫ్ట్‌ను గాలిలో నడిపిన అనుభూతిని, అనుభవాన్ని ఇస్తాయి. కాక్‌పిట్‌లో కూర్చొని బయటి నుంచి శిక్షకులు ఇచ్చే సూచనల ప్రకారం ఎలక్ట్రానిక్ వ్యవస్థను నియంత్రించాల్సి ఉంటుంది. విమానం టేకాఫ్, ల్యాండింగ్, తలకిందులుగా ఎగరడం లాంటి అన్ని రకాల విన్యాసాల శిక్షణ సిమ్యులేటర్ ద్వారా లభిస్తుంది. యుద్ధ విమానాల్లో ఉండే ఎలక్ట్రానిక్, ఆటోమేటిక్ నియంత్రణ వ్యవస్థలన్నీ ఇందులో ఉంటాయి. ఎదురుగా అర్ధచంద్రాకారంలో ఉండే స్క్రీన్‌పై ఫైటర్ జెట్ కదులుతున్న దృశ్యాలు కనిపిస్తాయి

# 50 వేలు కాదు.. 15 వేలే నగరాల్లో కొత్త సేవింగ్స్




అకౌంట్స్‌ను తెరవాలంటే కస్టమర్లు కనీసం రూ.50 వేలు ఖాతాలో ఉంచాల్సిందేనని ప్రకటించిన ఐసీఐసీఐ బ్యాంక్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. దీనిపై సర్వత్రా విమర్శలు చెలరేగిన నేపథ్యంలో రూ.15 వేలు ఉంచితే చాలంటున్నదిప్పుడు. కొత్త పొదుపు ఖాతాల్లో కనీస నగదు నిల్వలపై తగ్గిన ఐసీఐసీఐన్యూఢిల్లీ, ఆగస్టు 13: నగరాల్లో కొత్త సేవింగ్స్ అకౌంట్స్‌ను తెరవాలంటే కస్టమర్లు కనీసం రూ.50 వేలు ఖాతాలో ఉంచాల్సిందేనని ప్రకటించిన ఐసీఐసీఐ బ్యాంక్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. దీనిపై సర్వత్రా విమర్శలు చెలరేగిన నేపథ్యంలో రూ.15 వేలు ఉంచితే చాలంటున్నదిప్పుడు. అయినప్పటికీ గతంతో పోల్చితే రూ.5 వేలు ఎక్కువగానే ఉండటం గమనార్హం. కొత్త పొదుపు ఖాతాల్లో కనీస నగదు నిల్వలను రూ.10 వేల నుంచి రూ.50 వేలకు గత శనివారం బ్యాంక్ పెంచినది తెలిసిందే.కాగా, సెమీ-అర్బన్ ఏరియాల్లోని ఐసీఐసీఐ బ్యాంక్‌లో ఖాతా కావాలంటే మినిమం బ్యాలెన్స్ రూ.25,000గా ఉండాలనగా, దాన్నీ ఇప్పుడు రూ.7,500కు తగ్గించింది. అయితే గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని పాత కస్టమర్లు తమ ఖాతాల్లో రూ.5 వేల మినిమం బ్యాలెన్స్‌ను ఉంచుకుంటే చాలన్నది ఐసీఐసీఐ. నిజానికి ఎస్బీఐ 2020లోనే ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ నిబంధనను తీసేసింది. సాధారణంగా ఇతర బ్యాంకులూ రూ.2 వేల నుంచి రూ.10 వేల మధ్యే మినిమం బ్యాలెన్స్‌లంటున్నాయి.మార్పుల్లేవ్: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌సేవింగ్స్ ఖాతాల్లో కనీస నగదు నిల్వలపై ఎలాంటి మార్పుల్లేవని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పష్టంచేసింది. రూ.10 వేల నుంచి రూ.25 వేలకు పెంచలేదన్నది. అయితే కస్టమర్లకు అందించే సౌకర్యాలనుబట్టి రకరకాల ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్‌లు వేర్వేరుగా ఉంటాయన్నది. ప్రాంతం, కస్టమర్ ప్రొఫైల్ ఆధారంగా గరిష్ఠంగా రూ.25 వేల మినిమం బ్యాలెన్స్ ఉంటుందని, రెగ్యులర్ సేవింగ్స్ అకౌంట్‌కు రూ.10 వేలేనన్నది. కాగా, అర్బన్ ఏరియాల్లో రూ.10 వేలు, సెమీ-అర్బన్‌లో రూ.5 వేలు, గ్రామీణ శాఖల్లో రూ.2,500 మినిమం బ్యాలెన్స్‌గా ఉండాలి. లేదంటే.. రూ.లక్ష, 50 వేలు, 25 వేల చొప్పున వార్షిక డిపాజిట్లనైనా చేయాలి

# ఆభరణాల ఎగుమతుల్లో జోరు




ఆభరణాల ఎగుమతులు భారీగా పుంజుకుంటున్నాయి. జూలై నెలలో 2,178.24 మిలియన్ డాలర్ల (రూ.18,756.28 కోట్లు) విలువైన జెమ్, జ్యూవెల్లరీలు ఇతర దేశాలకు ఎగుమతి అ య్యాయని జెమ్ అండ్ జ్యూవెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజీఈపీసీ) తాజాగా వెల్లడించింది. జూలైలో 16 శాతం వృద్ధిఆభరణాల ఎగుమతులు భారీగా పుంజుకుంటున్నాయి. జూలై నెలలో 2,178.24 మిలియన్ డాలర్ల (రూ.18,756.28 కోట్లు) విలువైన జెమ్, జ్యూవెల్లరీలు ఇతర దేశాలకు ఎగుమతి అ య్యాయని జెమ్ అండ్ జ్యూవెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజీఈపీసీ) తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ఎగుమతైన 1,878.08 మిలియన్ డాలర్లు (రూ.15,700 కోట్లు) పోలిస్తే 15.98 శాతం పెరిగాయని పేర్కొంది.అంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు ఎగుమతులను నియంత్రించాయని లేకపోతే భారీగా పెరిగే అవకాశం ఉన్నదని తన నివేదికలో వెల్లడించిం ది. జూలై ఎగుమతులు ఆశాజనకంగా ఉన్నాయని, విలువైన ఆభరణాలకు విదేశాల్లో డి మాండ్ నెలకొనడం కలిసోస్తున్నదని, హాం కాంగ్ మార్కెట్లో మన ఆభరణాలకు డిమాండ్ అధికంగా ఉండటం కూడా కారణమని జీజేఈపీసీ చైర్మన్ కిరిట్ భన్సాలీ తెలిపారు.

# నిధులు సేకరణలో ఓలా




ప్రముఖ విద్యుత్ వాహన సంస్థ ఓలా మరోసారి నిధులను సేకరించడానికి సిద్ధమైంది. రూ.1,500 కోట్ల నిధుల సేకరణకు కంపెనీ బోర్డు శనివారం సమావేశమైన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రముఖ విద్యుత్ వాహన సంస్థ ఓలా మరోసారి నిధులను సేకరించడానికి సిద్ధమైంది. రూ.1,500 కోట్ల నిధుల సేకరణకు కంపెనీ బోర్డు శనివారం సమావేశమైన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షేర్లను జారీ చేయడం లేదా కన్వర్టబుల్ సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా ఈ నిధుల సేకరించాలని కంపెనీ యోచిస్తున్నది.

# మరిన్ని హంగులతో జియో ఫీచర్ ఫోన్




దేశీయ మార్కెట్లోకి అదనపు ఫీచర్లతో జియో మరో ఫీచర్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ కొత్త సేఫ్టీ ఫీచర్ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. దేశీయ మార్కెట్లోకి అదనపు ఫీచర్లతో జియో మరో ఫీచర్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ కొత్త సేఫ్టీ ఫీచర్ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు, స్కామ్‌ల నేపథ్యంలో కుటుంబాల భద్రతపై ఆందోళన చెందుతున్నారు.ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి జియోభారత్ 'సేఫ్టీ-ఫస్ట్' ఫోన్‌లో రియల్‌టైమ్ లోకేషన్ ట్రాకింగ్, వినియోగ నిర్వహణ, ఫోన్ హెల్త్ మానిటరింగ్ వంటి ఫీచర్‌లను అందిస్తున్నది. ఈ ఫోన్‌ను కేవలం రూ.799కే అందిస్తున్నది. దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని రూ.100 చెల్లించి బుకింగ్ చేసుకునే వీలు కల్పించింది.





# అప్పుడు నీడ పోయింది.. ఇప్పుడు గేదె దెయ్యం

తెలుగులో ఇప్పటివరకు చాలా హారర్ సినిమాలు వచ్చాయి. దాదాపుగా ప్రతిదానిలోనూ పెద్దవాళ్లు లేదంటే ఓ వయసు ఉండే పిల్లలు చనిపోయి దెయ్యాలుగా మారడం చూస్తుంటాం. కానీ 9 నెలల పిల్లాడు దెయ్యమై పగ తీర్చుకుంటే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో టాలీవుడ్‌లో ఓ మూవీ తీస్తున్నారు. అదే 'నెపోలియన్ రిటర్న్స్'. గతంలో నీడ పోయింది సర్ అనే స్టోరీతో మూవీ తీసిన ఆనంద్ రవి అనే దర్శకుడు.. ఇప్పుడు ఈ మూవీతో వస్తున్నాడు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ ఆనంద్ రవి నటిస్తున్నాడు. ఆటో రాంప్రసాద్, దివి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతానికైతే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో గేదె దెయ్యం వచ్చింది, నన్ను పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయమంది అనే డైలాగ్స్ చెప్పారు. కానీ ఆదివారం జరిగిన ఈవెంట్‌లో దర్శకహీరో ఆనంద్ రవి మాట్లాడుతూ.. మెయిన్ ప్లాట్ ఏంటో చెప్పాడు. 9 నెలల వయసు అంటే సరిగా నిలబడం, నడవడమే రాదు. అలాంటిది పిల్లాడు దెయ్యంగా మారి పగ తీర్చుకోవడం అనే పాయింట్ బాగానే ఉంది. కానీ దాన్ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి?

# ఎంత అలసిపోయినా అది చేస్తే మాత్రం.. ఎనర్జీ వచ్చేస్తుంది

ఇటీవల కాలంలో దక్షిణాదిన అతి తక్కువ సమయంలో 'స్టార్‌డమ్' సంపాదించిన హీరోయిన్లలో శ్రీలీల టాప్‌లో ఉంది. తెలుగులో బిజీగా ఉంటూనే, మరోవైపు బాలీవుడ్‌లోనూ ఎంటరవుతోందీ డ్యాన్సింగ్ క్వీన్. మాస్ మహారాజ్ రవితేజ సరసన 'మాస్ జాతర 'తో అలరించేందుకు సిద్ధమైన ఈ వైరల్ వయ్యారి పంచుకున్న కొన్ని ముచ్చట్లివి..

సెట్లో నిశ్శబ్దంగా ఉండటం నాకు నచ్చదు. సెట్ అంతా కలియతిరుగుతూ, అందర్నీ పలకరిస్తూ సందడిగా ఉంటా. కో-స్టార్స్ మీద సరదాగా ప్రాంక్స్ చేస్తా. సెట్ నుంచి బయటకి రాగానే ఆ రోల్ నుంచి స్విచాఫ్ అయిపోతా. అందుకే ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా. షూటింగ్‌తో ఎంత అలసిపోయినా... పుస్తకం తెరిస్తే మాత్రం ఆసక్తిగా చదువుతా. బుక్ రీడింగ్ చాలా ఇష్టం. కొత్త భాష నేర్చుకోవడం అంటే భలే ఆసక్తి. ఆరు భాషల్లో గలగలా మాట్లాడతా. ఇంట్లో అందరం తెలుగులోనే మాట్లాడతాం. బెంగళూరులో పెరిగాను కాబట్టి కన్నడ వచ్చు. భాష మీద ఇష్టంతో తమిళం నేర్చుకున్నా. మెడిసిన్ ముంబాయిలో చేయడం వల్ల హిందీ వచ్చేసింది. ఇక స్కూల్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఫ్రెంచ్ కాబట్టి అది కూడా వచ్చు. ఇంగ్లీషు

ఎలాగూ మాట్లాడేస్తా. చిన్నప్పటి నుంచీ మేకప్ వేసుకోవడమంటే సరదా. అమ్మ హ్యాండ్‌బ్యాగ్ నుంచి లిప్‌స్టిక్ దొంగిలించి మరీ వేసుకునేదాన్ని. ఓసారి దొరికిపోయి అమ్మతో అట్లకాడ దెబ్బలు కూడా తిన్నా. అమ్మ చేసిన అన్నం, ముద్దపప్పు అంటే ఇష్టం. వాటికి నెయ్యి, ఆవకాయ జోడించి.. లొట్టలేసుకుంటూ లాగించేస్తా. పనీర్ మండీ అంటే చాలు... ఎనర్జీ వచ్చేస్తుంది. నిద్ర లేవగానే స్ట్రెచెస్ చేసి.. ఫోన్ చెక్ చేసుకుంటా. తర్వాత బ్లాక్ కాఫీ తాగి, కాసేపు వ్యాయామం చేస్తా. ఆపై కాసేపు ప్రశాంతంగా నచ్చిన సంగీతం వింటా. మ్యూజిక్ వింటే నాకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేస్తుంది. రోజంతా హైపర్‌గా ఉంటా. నేను మాట్లాడడం మొదలుపెడితే పాజ్ బటన్ ఉండదు. వస పిట్టలా వాగుతా. అందుకే 'నువ్వు గోడలతో కూడా మాట్లాడగలవు లీలా' అంటారు ఫ్రెండ్స్. నాకు కాబోయేవాడికి ముచ్చటగా మూడు లక్షణాలుండాలి. మొదటిది... కొన్ని విషయాల్లో నన్ను భరించడం కష్టం. అయితే ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా భరించాలి. రెండోది... చక్కని హాస్య చతురతతో నవ్వించే వాడై ఉండాలి. మూడోది.. ఫ్యామిలీమ్యానై వుండాలి. ఈ మూడు గుణాలుంటే కళ్లు మూసుకుని ఓకే చేస్తా. కాకపోతే పెళ్లి చేసుకునేందుకు బోలెడు సమయం ఉంది. ఇప్పటికీ అన్ని విషయాల్లోనూ అమ్మ మీదే ఆధారపడతా. అమ్మ లేకుండా ఒంటరిగా నిద్రపోలేను. నాకు భయం. అందుకే ఔట్‌డోర్ షూటింగ్‌లకు అమ్మను వెంట తీసుకెళ్తా. కోపం వస్తే అమ్మ మీద అరిచేస్తా. కోపం చల్లారాక అమ్మను తిట్టినందుకు ఏడుస్తా.



# రష్మిక ముఖానికి సర్జరీ.. అసలేమైంది

ఇండస్ట్రీ .. ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం అనేది చాలా ముఖ్యం. హీరోయిన్లకు అయితే అదే కెరీర్ అని చెప్పొచ్చు, అందుకే హీరోయిన్లు పొట్ట మాడ్చుకొని ఫిట్ గా ఉండడానికి జిమ్ చేస్తారు. ఇక అందాన్ని పెంచుకోవడానికి సర్జరీలు అని, ఫేస్ ట్రీట్ మెంట్స్ అంటూ చేయిస్తునే ఉంటారు. అయితే ఈ మధ్య ప్రతి ఒక్కరు కూడా ఫేస్ ట్రీట్ మెంట్ చేయించుకుంటున్నారు. లిప్ ఫిల్లర్లు వేయిస్తున్నారు. కొంతమందికి అవి సెట్ అవుతున్నా ఇంకొంతమందికి అస్సలు సెట్ అవ్వడం లేదు. ఇక ఇప్పుడు ఈ ఫేస్ ట్రీట్ మెంట్లు, సర్జరీల సంగతి ఎందుకు అంటే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా సైతం ఆమె ముఖానికి ట్రీట్ మెంట్ చేయించింది. ఈ విషయాన్నీ రష్మికనే స్వయంగా చెప్పుకొచ్చింది. తాజాగా ఆమె ఎయిర్ పోర్ట్ లో ముఖానికి మాస్క్ తో కనిపించింది. సాధారణంగా సెలబ్రిటీలు అందరూ ముఖానికి మాస్క్ తోనే కనిపిస్తారు. కానీ, మీడియాకు ఫోటోలు ఇవ్వడానికి కచ్చితంగా మాస్క్ తీస్తారు. నిన్న రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం హైదరాబాద్ కు వస్తూ ఎయిర్ పోర్టులో దర్శనమిచ్చింది. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో బ్లాక్ మాస్క్ తో కనిపించింది. అక్కడ ఉన్న కెమెరా మ్యాన్స్.. రష్మికను మాస్క్ తీయమని కోరగా.. ఫేస్ ట్రీట్ మెంట్ అయ్యింది గయ్స్.. తీయలేను అని చెప్పింది. దీంతో రష్మిక ముఖం అందంగానే ఉంటుంది కదా.. పేస్ ట్రీట్మెంట్ ఎందుకు.. ? అని ఆరాలు తీయడం మొదలుపెట్టారు. ఇక ముందు ముఖానికి ఇప్పటి రష్మిక ముఖానికి కొద్దిగా తేడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆమె లిప్స్ దగ్గర సర్జరీ చేయించుకుందని నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు. ఆమె పై పెదవి ఉబ్బినట్లు కనిపిస్తుంది. ఇక పెళ్ళిలో కొత్తగా కనిపించడానికి అమ్మడు రెడీ అవుతుండొచ్చు అని మరికొందరుచెప్పుకొస్తున్నారు . ఏదిఏమైనా ఇలాంటివి మంచిది కాదు.. రష్మిక నేచురల్ గానే బావుంటుంది అని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

# 2026లో చిరు ఫ్యాన్స్‌కి సూపర్బ్ ట్రీట్.. ఇక సందడే సందడి



మెగాస్టార్ చిరంజీవి పదేళ్ల గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఆయన రీ ఎంట్రీ చిత్రం ఖైదీ నంబర్ 150 సూపర్ హిట్ కావడంతో సినీ పరిశ్రమలో చిరు మళ్లీ తన ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ఆచార్య చిత్రానికి మంచి స్పందన రాకపోవడం, గాడ్ ఫాదర్ సినిమా అంచనాలు అందుకోకపోవడం ఫ్యాన్స్‌ని నిరాశపరిచింది.ఆ తరువాత వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా హిట్ అయినప్పటికీ, భోళా శంకర్ నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు ఏడాది పాటు చిరంజీవిని వెండి తెరపై చూడడం సాధ్యం కాలేదు. కొన్నాళ్లుగా విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నారు చిరు. ఈ సినిమా 2026 సమ్మర్‌కు రానుంది.. గ్రాఫిక్స్, కొన్ని రీ-షూట్‌లు కారణంగా రిలీజ్ ఆలస్యం అయింది. ఏదేమైన సమ్మర్‌లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విశ్వంభర షూటింగ్ పూర్తి కాగా, చిన్న ప్యాచ్ వర్క్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేస ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోంది.మరోవైపు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వర ప్రసాద్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

చిరు -బాబి కాంబినేషన్లో కొత్త చిత్రం 2026 దసరా లేదా దీపావళికి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, చిరు.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయనుండగా, ఈ సినిమాని 2026లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేసేందుకు సిద్ధమయ్యారు మెగాస్టార్

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824432